REGD No 45
M 3813

విడిపత్రిక ౧-౬-౦



ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౯ ౭ హైదరాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౬ తారణ సం. మాఘ శు. ౯ (౨౦-౧-౧౯౪౫) సోమవారము సంచిక ౭౧

102920

స్వామీజీ వాదం సరికాదు

కామరెడ్డి టాకుటిక్కులు

శ్రీ. మందుముల రామచంద్రరావుగారు.

ఆంధ్రమహాసభలో ఏర్పడిన చీలికలు సందర్భమున మహానాయకులైన శ్రీరామానంద తీర్థగారు చేసిన పత్రికా ప్రకటనను జాగరతగా చదివితిని. ఆంధ్రోద్యమములో ఉద్భవించిన ఈ సున్నిత పరిస్థితులను చక్కబెట్టుటకై ప్రముఖనాయకులు చేయు ప్రయత్నాలు తెలంగాణా వాసులందరికీ ప్రశంసాపాత్రమై ఉండును. ఈలాంటి ప్రముఖుల సదుద్దేశానికి ఎవ్వరునూ విముఖులు కాజాలరు.

నేటికి మూడు సంవత్సరములకుముందు ఎప్పుడైతే కమ్యూనిస్టులు ఆంధ్రమహాసభలో ప్రజాయోద్యమను నినాదముతో చేరి రాజ్యాంగ సంస్కరణముల గురించి అంతకు పూర్వమునుండి ఏర్పడిన మహాసభ నీతిని మార్చుటలోను మరియు తమ కమ్యూనిస్టు ప్రోగ్రామును ప్రవేశపెట్టుటలోను వరుసగా అవలంబించిన కార్యకలాపాలలోను కలుగుచుండిన పరిణామములను ఎప్పటికప్పుడు స్వామీజీకి తెలుపబడెను. స్వామీజీ కారాగార విముక్తులైన తరువాత అఖిల హైదరాబాదు జాతీయపక్షస్థాపన అవసరాన్ని గ్రహించి తమ నాయకత్వమున ఆలాంటి జాతీయ పక్షమును నెలకొల్పుట కును తద్వారా ప్రజా ఉద్యమాలలో పనిచేయు జాతీయ వాదులు జాతీయ సూత్రములపైన క్రమపద్ధతిన పనిచేయు అవకాశము కల్పించవలెనని స్వామీజీతో కోరితిమి.

భోనగిరి మహాసభయందు ఆంధ్రజాతీయ పక్షము పునరుద్ధరింపబడు సందర్భమున ఆ సమావేశానికి స్వామీజీని ఆహ్వానించడమే కాకుండా సర్వవ్యాప్తిగా నుండునట్టి జాతీయ సిద్ధాంతములపైన మా పక్షానికి ప్రత్యక్ష నాయకత్వము వహించుటకు కూడా కోరితిమి. కాని అప్పుడు జాతీయ పక్షానికి సహాయము లభించజాలలేదు.

ఆంధ్రజాతీయ పక్షానికి స్వామీజీ యొక్క వైతిక నాయకత్వంతోబాటు దైనందిన కార్యకలాపాలలో ప్రత్యక్షనాయకత్వము లభించి యుండిన యెడల కమ్యూనిస్టులగురించి మాకుగాని లేక యితర పక్షాలవారికిగానీ స్థిరపడిన అభిప్రాయాలే స్వామీజీకికూడా ఏర్పడి యుండెడివి. కాని ప్రజా ఉద్యమాలలో అంతర్భాగమై పనిచేయునట్టి రాజకీయపక్షాలు పనిచేయుచుండగనే కమ్యూనిస్టులు కూడా ఆంధ్రమహాసభలో పనిచేయవచ్చునని స్వామీజీకి యింతవరకు అభిప్రాయపడవచ్చును. కాని ఇట్లు ఆశించుటకు ఏమాత్రం అవకాశంలేదు.

కమ్యూనిస్టు పార్టీయొక్క చరిత్రను స్థూలంగా చూచిన హైదరాబాదు రాష్ట్రములోకేమి, బ్రిటిషు భారతదేశములోనేమి, ఈ పార్టీవారి రాజకీయ విధాలు కార్య విధానాలు రాజకీయపు ఎత్తులు (ట్యాక్టిక్సు) ఏ విధంగా ఉంటూ వచ్చినవో సులభంగా బోధపడుతుంది. బ్రిటిషు భారతదేశములో కమ్యూనిస్టుల గురించి రోజురోజుకు కాంగ్రెసు నాయకుల వైఖరిలో వస్తువున్న మార్పు పత్రికా సంపాదకులకు తెలియని విషయముకాదు. మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశకర్తయైన శ్రీ ఎం. భక్తవత్సలంగారు ఇటీవల తమ ఒక ప్రకటనలో కమ్యూనిస్టులగురించి చెప్తూ కాంగ్రెసు పునర్నిర్మాణ వ్యవస్థలో కాంగ్రెసువారు కమ్యూనిస్టులను చేర్చుకొనిన వారికి భయపడి మాత్రం కాదు. ప్రాథమిక సూత్రాలలోనే ఇద్దరికీ భేదాభిప్రాయాలున్నవని స్పష్టపరచినారు. మావద్దకూడా కమ్యూనిస్టులకు మాకు ఇతర పక్షాలకు మధ్యన సిద్ధాంతాల సంఘర్షణ జరుగుతున్నది. ఈలాంటి పరిస్థితులలో యథార్థమైన రాజీ విధానానికి వచ్చుట కష్టతరము. యథార్థ పరిస్థితి ఈ విధంగా ఉండికూడా స్వామీజీ ప్రయత్నాలు సఫలీకృతమగుటకు మేము మనఃపూర్వకంగా వాంఛిస్తూ వస్తిమి.

దైనందిన సంఘర్షణతో వైదొలగు పద్ధతులు మావద్ద లేవని తెలిసినను, కమ్యూనిస్టులతో రాజీపడి ప్రధాన సూత్రాలకు స్వస్తి చెప్పి తలవంచుట ఒకటి కొండవలె కట్టుదిట్ట విధానము అవలంభించుట ప్రధాన సూత్రాలకు స్వస్తిచెప్పుటకు బదులు కట్టుదిట్టవిధానమే ఉత్తమముగా ఎంచితిమి.

నాగా పార్టీవారు తమతటస్థతను విరమించుకొని ప్రకటించగానే సంఘర్షణ అభిప్రాయ భేదాలు పెరుగుతూ వచ్చినవి, ఈ భేదాభిప్రాయాలు కూడా చాలావరకు ప్రధానసూత్రాలలోనే ఉన్నవి. ఈ సందర్భమున ప్రస్తుత మేర్పడిన పరిస్థితి వాలా విచారకరమైనది.

ఏర్పడిన భిన్న దృక్పథాల వల్లి కమ్యూనిస్టులకు ఇతర పక్షాలకు కలిగిన చీలికలను తొలగించుటలో తమ శక్తులను ఉపయోగించుటకన్న ప్రస్తుత పరిస్థితులలో కూడా స్వామీజీ అఖిల హైదరాబాదు జాతీయ పక్షమును నెలకొల్పుటను పూనుకోవడమే అవసరము యోగ్యమైనదని యీ దినమువరకును సొంతాలు కార్యకర్తలను సమావేశించి మూడు ప్రాంతీయ మహాసభల మీదనుస్తం జాతీయ పునాదులపైన క్రమవిశ్వాసమును పొందు అవకాశము కల్పించవచ్చుననియు స్వామీజీతో విజ్ఞప్తి చేయుచున్నాను. స్వామీజీ ఈ సూచనలను ఆలోచించుతారని నమ్ముతున్నాను.

పత్రికాసంగ్రహం

అధికారులు అన్యాయంచేస్తే అన్యాయంగా ప్రజలనుపీడిస్తే ప్రజలకు వారిని నిరోధించేదానికి హక్కున్నది అని నాగపూరు హైకోర్టు న్యాయమూర్తి నియోగిగారు ఒక రాజకీయకేసులో తీర్పు చెప్పినారు. ౧౯౪౨ అల్లరిలో నాగపూరులో ఒకచోట కాంగ్రెసుజండాపట్టిన పోలీసువారు దానిని లాగివేయగా ప్రజలు వారినిమర్ధించిరి. అధికారిని కొట్టినారని కేసుపెట్టగా పైవిధముగా నియోగిగారు తీర్పుచెప్పిరి.

... ...

కాంగ్రెసు వర్కింగు కమిటీసభ్యులగు డాక్టర్ ఘోషుగారిని అహ్మదాబాదు జెయిలునుండి ప్రభుత్వంవారు ఏషరతులులేకుండా విడుదలచేసిరి.

... ...

బిరారు ఏజంటుగారైన న. మిర్జాయార్జంగు బ- గారు ఒక కళాశాలలో మాట్లాడుచు హిందూమసల్మానులకిదేశము సమానముగా మాతృదేశమనియు పాకిస్థానమడుగుట తగదనియు చెప్పిరి.

... ...

మద్రాసులో కూలీలు చచ్చువారు మెదలైనందున ఆకలితో యాత్రికు మాటముల్లెకట్టి సిద్ధమైనవారిని అనగా కూడులేక సొమ్మసిల్లి వీధిలో పడిపోవుచున్న వారిని అనుపత్రులలో చేర్చి చావకుండా ఆహారం కొంత నాదినోళ్ళలో పోసి దానికి మద్రాసు ప్రభుత్వంవారు ఏర్పాటుచేసి పుణ్యము కట్టుకొంటున్నారు.

... ...

గాంధీగారి ఇంగ్లీషు శిష్యురాలగు శ్రీమతి మీరాబెన్ గారు తమకొరకు ప్రత్యేకముగా ఒక ఆశ్రమాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారు. సహారాన్పూరు జిల్లాలో మూల్దాసుపూర్ అను గ్రామమును నిర్ణయించుకున్నారు.

... ...

హైదరాబాదులో జిన్నాగారితో కొందరు చేసిరి. మేము కోరుకొన్నదానికన్న త్వరగా పాకిస్థాన్ వస్తుంది చూడండి అని జిన్నాగారు అనుతూ తమ సందేశమంపుతూ ముసల్మానులు విద్య సేర్పి అన్నివిధాలా ముందుకు నడువవలెననియు బోధించిరి.

ఓరుగంటి ఆర్యసమాజ సభలు

ఓరుగల్లులో ఓడపల్లినరసింహాంగారి దొడ్డిలో యీ మాఘ శు ౧౩,౧౪,౧౫, శుక్ర శని ఆదివారాలలో ఉదయం ౯ గం. నుండి ౧౧ గం. వరకు సాయంత్రం ౫ గం. నుండి ౯ గం. వరకు ఆర్యసమాజ సభలు భజనలు ధ్వజారోహణాదులు జరుగునున్నవి. ఈ సభలో మహాశయ దేశరాజావాసుమానుమ్మ సత్యదేవజీ మున్నగు పండితులు ఉపన్యసింతురు.

అధ్యక్షుల అరెస్టు

బి. నర్సింహారెడ్డి జాజిరెడ్డి గూడెంవట్టి

సూర్యాపేట ౧౬-౧-౪౫

తెలిసిన విషయములో వాక్యం కలిగించుచున్నారని ఆంధ్రమహాసభాధ్యక్షులు రావి నారాయణరెడ్డిగారు జాజిగూడెం పోలీసు వచ్చినపుడు సభలు జేయించుటకు బాధ్యత వహించినారని నేరము మోపి బి. నర్సింహారెడ్డి మరియు ఆర్. రామచంద్రరావు గార్లను అరెస్టుచేసి సూర్యాపేటలో రిమాండు చేసినారు శ్రీనరసింహాగారికి భోజనం పట్టుబట్టలు సప్లయిచేయుటకు దరఖాస్తు పెట్టుకొనగా మున్సిఫ్ గారు 'భుక్, అనుకుంటూ దినముగుతో దరఖాస్తుపై ఏమీ వ్రాయకుండనే వాపసు చేశారు.

క్రిమినల్ విషయములో విచారణలేని దరఖాస్తు మంజూరుచేయవలసినదిగా పై అధికారులకు తెల్పుకొనవలెను.

రెడ్డిహాస్టల్ రజతోత్సవం

౧, ౨, ౩ ఫర్వర్ది ౧౩౫౪ ఫ. తేదీలలో

అధ్యక్షులు-శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి సి.బి.ఇ. గారు

హైదరాబాదు నగరములో రెడ్డిహాస్టలు రజతోత్సవము ౧, ౨, ౩ ఫర్వర్ది శుక్ర శని ఆదివారాలలో జరుగును. ఆహ్వానాలు పంపబడినవి. పాతవిద్యార్థులు కొందరికి వారి అడ్రసులు తెలియనందున పంపుటకు వీలులేకపోయింది. అటువంటివారు ఇదే వారి కాహ్వానముగా భావించి వారు తమ మాతృసంస్థపై అభిమానము కలవారై విధిగా రావలసియుండును; ఇంటివారికి ఆహ్వానాలు అవసరమందవు కదా! ఇంతేగాక నగరములో నుండు పాతవిద్యార్థులు ప్రతిదినవచ్చి ఉత్సవానికగు ఏర్పాట్లలో సహాయముచేసిపోగలరు. విద్యావేతనములు పొంది లాభించియుండిన పాత విద్యార్థులు విధిగావచ్చి ప్రత్యేకించి ప్రాయణపరచు రపేము లేదకదా;

పై మూడుదినాలలో దినం సాయంత్రం ౫-౩౦ గంటలనుండి సభలు జరుగును. ఉపన్యాసాలు జరుగును. రెండుమూడు తేదీలలో ప్రొద్దున ౧౦ నుండి గురుసభ్యుల సభ విద్యార్థుల ఆటపోటీలు జరుగును. ౧, ౨ ఫర్వర్ది తేదీలలో రాత్రి౯ నుండి తెలుగు హిందీనాటకాలు ప్రదర్శింపబడును. రేషను కాని వచ్చు అతిధులు తాము దిగుస్థలములనుండి రేషను కార్డులను పట్టుకొనిరాగలరని మనవి.

ఆర్. దామోదరరెడ్డి
కార్యదర్శి

గోలకొండ పత్రిక

తారణ సం॥ మాఘ శు॥ ౯ సోమవారము

ప్రభుల దుబారా వ్యయాలు.

గత సంచికలో దేశీసంస్థానప్రభువుల సొంతవ్యయాలను గూర్చి కొంత చర్చించినాము.

ఈ సంస్థానప్రజల సొంతవ్యయాలనుగూర్చి చర్చించుట ఇతరులకేమి అధికారమున్నది? ఎందరో కోటీశ్వరులున్నారుకదా. వారి సొంతవ్యయాల చర్చచేస్తున్నారా? అని యెవ్వరైనా అంటారేమో! దేశీసంస్థానాల వారు కోటీశ్వరులవలె మిల్లులుపెట్టి వ్యాపారాలుచేసి లేక వైద్యాలుచేసి సంపాదించుకొంటే యెవ్వరికిన్నీ వారినిగూర్చి చర్చించుట అధికారముండదు- కాని వారు తమ ప్రజల ద్రవ్యాన్ని తమ సొంతానికిగాను వినియోగించుకొంటున్నారు. అందుచేతనే ప్రజలకు వారి సొంత వ్యయాలపై చర్చించుటకు అధికార మూత్పత్తి అగుచున్నది. అయితే ప్రభువులకు ప్రజలు పన్నులియ్యరా? ఆ పన్నులనుండి ప్రభువు తన అవసరాలకు వినియోగించవద్దా? అని అంటారేమో? ప్రభువులకు ప్రజలిచ్చుపన్ను ప్రజలపై వినియోగించుటకే యిస్తున్నారు. ఆపన్నునుండి ప్రభువులు న్యాయమగురీతిని మితముగా తమ అవసరాలకు వాడుకొంటే వారి నెవ్వరున్నూ ఆక్షేపించరు. పైగావారిని వేనోళ్ళ శ్లాఘింతురు.

న్యాయమగురీతిని మితముగావాడుకొనుట అంటే ఏమర్థము? ప్రజలనుండి వసూలగు పన్నులలో నూటికి అయిదు పాళ్ళు ప్రభువు తన సొంతవ్యయాలకు తన అంగరంగభోగాలకు, తన కుటుంబ వ్యయాలకు తన నౌకర్లకు, తనదానాలకు అన్నింటికియూ అయిదుపాళ్ళలోనే సరిపెట్టుకొనుట న్యాయమైనదగును-ఈ నిర్ణయము చేయుటకు మీరెవ్వరు? అని మరెవ్వరైనా అంటారేమో? మేమీనిర్ణయమును చేయలేదు- బ్రిటిషిండియా ప్రభుత్వానికి ప్రీతిపాత్రులు, పటాసూరులు వారిప్రతినిధులును, నరేంద్రమండలిలో ముఖ్యాతిముఖ్యులు అయిన బికనీరుమహారాజుగారు "తాము తమసంస్థానాదాయములో ప్రతిశతం అయిదు భాగాలు మాత్రమే తీసికొని తృప్తి పడుచున్నామ"ని ప్రకటించియుండిరి.

"The Maharajah of Bikanir, the most Shining light of the Chamber of Princes once pompously stated that he was content with a paltry 5% of the revenue for his Privy purse"

(Abhyakar -1929)

అన్నరీతిగా మాటచెల్లించుకొనియుండిన మహారాజాగారి కీర్తి దిగంతాలలో నిండిపోయి యుండెడిది. కాని అట్లు చేయలేదు. బికనీరు సంస్థానాదాయం ౧౯౩౫లో ౧ కోటి ౩౮ లక్షలు. అదే సంవత్సరం బజెటులో వారుసొంతకర్చులుగాను ౧౫ లక్షల ౩౫ వేల చిల్లర తీసుకొన్నట్లు వ్రాసిరి. ఆలెక్క ప్రకారంవారు రాష్ట్రాదాయములో నూటికి ౧౧ పాళ్ళు సొంతానికివాడుకొన్నారు. కాని ఇంకాబాగాపరికించితే వారింకా ఎక్కువగా వాడుకొన్నారని తేలును. అయ్యగార్లకు దానాలు, రాజస్థానోద్యానాలు, వాటిరిపేరీ, [illegible] విద్య, [illegible] దేవిడీఖర్చులు దేవిడీవిద్యుత్తు, మోటార్లు, బంధువుల వైద్యము మున్నగునవి వేరువేరుగా చూపించినారు. ఇవన్నీ వారిసొంతమువే. ఇవి కలిపితే వారు ౨౨ లక్షల చిల్లర వాడుకున్నారని తేలును. అనగా సంస్థానాదాయంలో నూటికి పదిహేడున్నర ప్రకారము వాడుకొన్నారు. కాని నేను నూటికి అయిదేవాడుకొంటున్నానని సుమా అని వారు ప్రకటించుకొనిరి.

నేను దేశీప్రభువుల మిత్రుడను అని పలుమారు తెలుపుకొనిన మహాత్మాగాంధీగారేమంటారో వినండి

" సంస్థానాదాయం ౧౦ నుండి ౧౫ లక్షల మధ్యవుండేపక్షంలో సంస్థానాధిపతి సొంతవ్యయం నూటికి ౧౦ కంటె ఎక్కువవుండరాదు. అంతకుమించినసంస్థానాదాయం ఎంతగొప్పగా ఉండినను ప్రభువు సొంతవ్యయం ఏటేట ౩లక్షలరూపాయలకంటె యెక్కువ ఎన్నటికినీ మించరాదు. ఆ మూడు లక్షలలో శ్రీవారి దేవిడీకర్చులు, మోటారులు, పాగాలు, అతిథులు మొదలగునవన్నీ చేరును."

ఈలెక్క ప్రకారము ౧౫ లక్షలకుమించిన రాష్ట్రాదాయంకల దేశీరాజులలో ఏటేట ౩ లక్షలతో తృప్తిపడేప్రభువులు కానవచ్చుటలేదు.

మహాత్మా గాంధీగారు ప్రచ్ఛన్న వైరాజ్య (Republican)వాదిఅని అంటారేమో? పోనీయండి! ఆ ఖద్దరు బక్క గాంధీని వదలుకొందాము. మన దేశీ రాజులు ఈ చతురబ్ధి పరీత మహీతల మహాసామ్రాజ్య చక్రవర్తులగు శ్రీజార్జి చక్రవర్తికిలోబడిన సామంతులే కదా! ఆ మాటవారంతా తత్క్షణమే ఒప్పుకొంటారుకదా. జార్జిరాజుకు ఇంగ్లండుపార్లమెంటు వారెంత ఏటేట ఇస్తున్నారు. ఆపైకం ఇంగ్లండు ఆదాయంలో ఎంతభాగము. ఆదేమోతాదునుమన దేశీప్రభువు లొప్పుకొనిహర్షించి తృప్తిచెందియుండుట వారికి తమ ప్రభుభక్తి చిహ్నముగా ఉండునుకదా! ఇంగ్లండు రాజులకు ప్రభుత్వాదాయమునుండి కొంతపైకము ఏటేట ప్రత్యేకించి ఇస్తున్నారు. ఇంగ్లీషు రాజు కాపైకంకంటే యెక్కువగా రాష్ట్రకోశమునుండి తీసుకొను అధికారములేదు. విక్టోరియా రాణికి పార్లమెంటువారు ఏటేట ౬౦,౦౦౦ పౌనులిచ్చుచుండిరి ఆమెకుమారుడు ఏడవఎడ్వర్డు రాజు రాజ్యానికి వచ్చినప్పుడు అతనికి ౧౧౦,౦౦౦పౌనుల వార్షికమునుఏర్పాటు చేసియిస్తూవుండిరి. ఈ మొత్తమును నాల్గవ విలియం రాజునకుగా విక్టోరియాకం[illegible]డికిచ్చియుండిరి. మొత్తానికి ఇంగ్లీషు రాజుకు ఇంగ్లాండు రాజ్యాదాయములో ఒకటింట ౫౦వభాగం అనగా నూటికి రెండు ప్రకారము ప్రతిసంవత్సరంసొంతవ్యయానికిస్తున్నారు.

అయితే బ్రిటిషు రాజుకు పార్లమెంటువచ్చువార్షికం కాకుండా లంకాస్టర్ డచ్చీ నుండివచ్చు ఆదాయముంచెందుచున్నది దచ్చీఅనగా ఒకవిధమగు దేశముఖీ అనవచ్చును. మన సర్ఫేఖాస్ ముకాట్ వంటిదనవచ్చును. రాజు గారిపెద్దకుమారుని వేల్సు యువరాజు అనిఅంటారుఅతనికి కార్న్‌వాల్ డచ్చీనుండివచ్చు ఆదాయం సంక్రమిస్తున్నది. శ్రీజార్జిరాజు కున్నూ సంవత్సరానికి ౧౧౦,౦౦౦ పౌనులుసొంతఖర్చుకు ఇస్తున్నారు.

ఇంటినౌకర్లజీతాలు ౧౨౫౦౦౦ పౌనులు
ఇంటిపనులవ్యయాలు ౧౯౩౦౦౦ ,,
రాజుగారిదానాలు(Bounty) ౧౩౨౦౦ ,,
చిల్లరఖర్చు ౮౦౦౦ ,,
శ్రీరాణీగారికి౫౦౦౦౦ ,,

౧౧౦,౦౦౦ తో కలిసి మొత్తము ౫౨౦,౦౦౦పౌనులు ప్రతిసంవత్సరం ఇస్తున్నారు. మొత్తము మీదపైన తెలిపినట్లుగా ఇగ్లండు రాజుగారిపై అతని కుటుంబముపై శ్రీవారి డచ్చిఆదాయంతో యువరాజుగారిడచ్చి ఆదాయముతోసహా ఇంగ్లండు ప్రభుత్వాదాయములో నూటికిరెండుపాళ్ళు వ్యయముచేయుచున్నారు. కావున తేలినదేమనగా మనదేశీ సంస్థానాధిపతులు తమ రాజభక్తిని వెల్లడించవలెననిన యథారాజాతథా సామంతాః అని ప్రకటించుచు తామున్నూ తమతమ సంస్థానాదాయములో నూటికి రెండురూపాయిల ప్రకారము తమసొంతమునకు వాడుకొనుటలెస్సగా ఉండుననిన వారున్నూ ఈ సుందరభావాన్ని బలేబాగా పసందుచేస్తారని అనుకుంటాము దేవుడు సృష్టించిన ఈ భూగోళములో నాల్గవభాగమును ఆక్రమించుకొన్న ఇంగ్లీషుజాతియొక్క రాజున్నూ చక్రవర్తియు అయియుండి ఆంగ్ల సామ్రాజ్య ప్రాణలింగమగు భారత దేశమునకు చక్రవర్తి అయియుండి ఈ దేశమందలి ౫౮౪ రాజన్యులకు రాజులకు మహారాజులకు రాజాధిరాజులకు నవాబులకు సుల్తానులకు ప్రభుశేఖరులైయుండియు శ్రీ జార్జిచక్రవర్తిగారికి ఆంగ్లప్రభుత్వమువారు ౫ లక్షల౨౦ వేలపౌనులనుఇంగ్లండుప్రభుత్వాదాయమందునూటికి రెండుప్రకారమే వార్షికముగాఇస్తున్నారుకదా! మన రాజన్యులు తమసార్వభౌమునికంటే ఎక్కువగా ప్రజాద్రవ్యమును తమ సొంతానికి వాడుకొనవచ్చునా?

ఒకకోటిరూపాయిలలోపలి సంస్థానాదాయముగల సంస్థానాధిపతుల మహాత్మా గాంధీగారు జార్జిచక్రవర్తిగారికిచ్చే దామేపాకంటే ఎక్కువగా తీసుకొనుటకై చెప్పినారు. ౧౫లక్షల ఆదాయంకల సంస్థానాలలో తమదిపతులను నూటికి ౧౦ వరకు తీసుకొనుమన్నారు. ఇప్పటికే విస్తరమైనది కావున కొన్ని దేశసంస్థానాలలో ప్రభువులసొంతాని కెంత వినియోగించు చున్నదో ముందు తడవ చర్చింతుము.

ఆర్యసమాజ నాయకుని నిర్వాసము

హైద్రాబాదులో ఇటీవల జరిగిన ఆర్యసమాజ సభలలో ఉపన్యసించిన శ్రీ పూర్ణచంద్రజీగారు ముస్లిములకు క్షోభంవచ్చేరీతిగా కొన్నిమాటలు తమ ఉపన్యాసములో జారవిడిచిరని హైద్రాబాదుప్రభుత్వంవారు తత్క్షణం ౨౪ గంటలలో హయిద్రాబాదు సరిహద్దు దాటివెళ్లిపోవలసిందని నిర్వాసితునిగా (షేర్బదర్) చేసినారు.

జాతీయపక్ష ప్రకటన
ఆహారసమస్య ప్రభుత్వవైఖరి

హైదరాబాదు ప్రభుత్వమువారు ఆహారసమస్యలో చాలా శ్రద్ధకనబరచుచున్నారు ఈసమస్యను పరిష్కరించుటలో ఎక్కువభాగము ప్రజానీకముసహకారాభిమ కల్గనలయుననే నినాదము ప్రభుత్వాధికారులకల్ల కూడవినబడుచున్నది కానిఆచరణభాగములో జాబితామాత్రము పైవిషయమునకు వ్యతిరిక్తముగా కన్పట్టుచున్నది దీనివల్ల ప్రజానీకములో చాలాఅసంతృప్తికలుగుచున్నది. రాష్ట్రములోని అధికసంఖ్యాకులగు రైతులు కార్మికులు మున్నగు ప్రజాసామాన్యమే అధికధాన్యోత్పత్తి యుద్యమమున్ను విజయవంతమొనర్పగలరు వారి భౌతికశక్తి లేనిది ఏమహనీయులు ప్రభుత్వమునకుగాని [illegible] ఈ ముఖ్యసమస్యను గ్రహించిన నీప్రభుత్వమువారు త్వరలోఆహారసమస్యను పరిష్కరించుటకు ప్రజాసహకారము పొందుటకు సిద్ధపడగలరు.

ఆహార విషయ ప్రభుత్వ వైఖరి గ్రామాలయెడ విశేషశ్రద్ధ కనపరచుచున్నను ప్రతి గ్రామముయొక్క యవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ఆగ్రామములో పండుపంటను ఆచటనేయుంచుట చాలాయవసరము ఈవిషయం ప్రభుత్వాధికారుల శ్రద్ధయున్నప్పటికి సమస్యను ప్రజల బాధ్యతను గుర్తించని స్వార్థపరుల ద్వారా పరిష్కరింపబూనుట ఒకవిధంగా అత్యాచారమునుగా గాంచ జేయుటకేయని యనుభవముపై తేటపడ్డది.

రైతులనుండి ధాన్యంవసూలు చేయునపుడు అధికారుల నిర్బంధమేరీతిగానుండునో తిరిగి అవసరమున్నవారికి ధాన్యమిచ్చునపుడు శ్రద్ధకనబరచి ప్రజలకెంత అయినా ఇచ్చుటచాలా యవసరము

ప్రజలలోకూడ స్వార్థపరులు తాము గొప్పసేవచేయువారని ముందుకువచ్చి ప్రజాసౌకర్యమును తామేచేసిపెట్టుచున్నట్లు చూపించుచున్నది అధికారులు గమనించుటలేదు అధికారులు ప్రజలను హీనముగా చూచుటగొప్పపొరపాటు ఈ పొరపాటు వల్ల ప్రజలలో ప్రభుత్వముపై ద్వేషాన్ని పురికొల్పుటకు అధికారులే కారకులగుచున్నారు.

నేడు ప్రజలలో ఆహారసమస్యవిషయం సహకారవాతావరణముకల్పించ బడలేదు రైతులలో వ్యవసాయము చేయుటకూడదనే భావాలు ప్రబలుచున్నవి కొన్నిచోట్ల కంట్రోలువిధానం నష్టకరమని భావింప బడుచున్నది ప్రజానీకంలో ఈ విధంగా అసమ్మతి ప్రబలుటకు కారణము లేకపోలేదు ప్రభుత్వాధికారులు ఆచరణ సౌకర్యాలు సామాన్య ప్రజలకొరకెంతవరకు వినియోగముచేస్తారో ప్రభుత్వాధికారులు విద్యలేని చైతన్యములేని ప్రజలవైపు ఎంతవరకు పోగలరో అంతవరకు ఈ సమస్యపై ప్రజలకు విశ్వాసముండజాలదు.

ఆంధ్రజాతీయ పక్షము ద్వారా వరంగల్ తాలూకాలోని వివిధ గ్రామాలలో ఆహార సభలు జరిగి ఈ సమస్యావిషయమై అందరు పాల్గొన వలసినదిగా ప్రబోధింపబడినది. కొన్నిచోట్ల స్థానికుల కష్టములు తెలిసికొని ప్రభుత్వ సహాయమిప్పించ వలసినదిగా ఆహారసంఘముల నేర్పాటు చేయబడినది. అయినా గ్రామాలలోని లేవీ ధాన్యపు వసూళ్లలోని లోపాలు అవిధంగానే యున్నవి. గ్రామములోని వ్యవసాయేతరులకు ఎక్కువ ధర యివ్వక ధాన్యం లభించలేదు. ప్రజాకార్యకర్తలు ఈ కష్టాలు తెలిపినప్పటికి అధికారులు [illegible] తీసుకోలేదు.

పంచదార గ్యాసునూనె మున్నగు కంట్రోలు వస్తువులు కూడ అధికారుల అనుయాయులకే ధరకులతో పంచబడుచున్నవి. వానినేవిధంగాపంచ వలయునో ఒక విధాన మేర్పరచి ప్రజాకార్యకర్తలు తెలియజేసినా అధికారులు పాటించలేదు.

తిండిధాన్యాలకు క్షేమంగా ఆ గ్రామ యవసరాలకు కొరత ఏర్పడు నటుల ఇతర ప్రదేశాలకు పోవునప్పుడు ప్రజాకార్యకర్తలు ఆపి అధికారులకు తెలియజేసినా ఎట్టిచర్యం తీసుకోక ధాన్యం పోనిచ్చినారు

చాలా గ్రామాల సభలు పట్వారీలు పెత్తనదార్లు తమగ్రామాలలో ధాన్యం కొరత యున్నదనే నెపముతో లేవీ జొన్నలు తక్కువధరకు కొని ఎక్కువ ధరకు ప్రజలకు [illegible]. ప్రజాసౌకర్యమును చేయుటకు పెత్తనదార్లు పొందిన లాభము చాలా ఎక్కువ. అధికారులు వీరు ముఖమాటముతో వదలివేసి ప్రజల యెడ ద్రోహంచేసినారు.

ప్రజాసంస్థలు చేసినకృషికిదోహదమిస్తే వానిని [illegible] కాబోలు, [illegible] ప్రజలను పీడించి [illegible] అధికారవర్గములో [illegible] పెత్తనదా[illegible] ద్వారా [illegible] సిద్ధపరచినారు. ఈ విధంగా లోపాలు [illegible] చాటుచు ఎన్నో వేచి చెప్పిన మహత్తు [illegible] కనుక ఆత్మపరీక్ష చేసుకుంటే కాని ఉద్యోగవ గల సామాన్యప్రజలకేవిధంగా సహాయపడ్డది బోధపడగలదు.

భవిష్యత్ రంగములో స్వార్థపరులగు పెత్తనదారులద్వారా ఈ సమస్యను పరిష్కరింపబూనుట ప్రజలయెడ రాష్ట్రముయెడ ద్రోహము తలపెట్టినటుల ప్రజలు భావించగలరు. మరియు ప్రభుత్వాధికారులు తాము ఈ విషయం ప్రజల సౌకర్యార్థమిప్పించు చుండు స్థానికతే ఆ ప్రాంత ప్రజాకార్యకర్తల సహాయ సహకారముల మవసరము, వారల తెలుపుటవలన ప్రజాబలమే నిజమైన ప్రజాబలమని గుర్తించక అధికార బలముతో [illegible] ప్రజా సామాన్యము తో [illegible] ఆందోళన అసంతృప్తి తక్షణ రాష్ట్రముపై ప్రజలకు గల గౌరవాన్ని నాశనపరచగలరని మనవి చేయుచున్నాను.

రైతుల ముఖ్యావసరము [illegible] అర్పించుటకు సక్రమ విధానమింతవరకు అమలులో లేదు, ఇట్టివి చాలా కలవు, వీనిని దృష్టియందు పెట్టుకొని ప్రజాకార్యకర్తల సహకారముతో శాసనము ద్వారా ఒనిపితే దేశీయుల యెడ తమ విధ్యుక్తము నెరవేర్చిన వారు కాగలరని తిరిగి మనవి చేయుచు విరమించుచున్నాను,

మేడ్యాల రామానుజరావు
ఆంధ్ర జాతీయ పక్షం

సదాశివపేట పరిస్థితులు

వెలుతురుపన్నుతో చీకటివ్యాప్తి

(స్వ. వి.)

ఈపట్టణములో ప్లేగు ఆరంభమయి సుమారు రెండు నెలలు కావచ్చెను. ఇంతకుపూర్వము చుట్టుపట్ల గ్రామములయందు వ్యాపించియుండెను. ప్రస్తుతము ప్లేగువ్యాధినుంచి జబ్బుపడినవారిసంఖ్య ౩౫ సుమారు ౩౦ నుండి మరణించిరి. ఈగ్రామ జనులసంఖ్య సుమారు ౮౦౦౦ ఇందుమించు ౩౦౦౦ జనులు ప్లేగుటీకాలు తీసుకొనిరి. ప్రస్తుతము గ్రామములో అద్దె దుకాణములు ఖాళీచేయబడలేదు. అద్దె దుకాణములలో ఎలుకలు చనిపోయినవానిన చాలనమ్ముచున్నప్పటికిని ఆర్థికపరిస్థితి చక్కగాలేనందున అద్దె దుకాణములు గ్రామములోనే యున్నవి గ్రామములో యింక కొందరు గుడిసెలువేయలేదు. గ్రామములోను మరియు గ్రామము బయట వేయబడిన గుడిసెలలో కొంతకొంత తక్కువ భయము కలుగుచున్నది- కావున సర్కారు కర్మచారులు తక్కువలవైపు విశేషముగా ధాన్యముంచవలయును, ౮౦౦౦ వేల జనసంఖ్యగల గ్రామములో ౬ బిజిలీలేపెట్టుదురు. అవికూడ ౧౧ గంటలవరకు ఉండి ఆపోవును. వెలుతురుపట్టిమాత్రము ప్రతిగృహస్థునివద్ద తీసుకొనుచేకాని వెలుతురు మాత్రము వెలిగించడంలేదు. వెలుతురుకిచ్చునటువంటి పట్టీరూపాయిలు వ్యర్థమగుచున్నవనుటకు సందేహము లేదు. ఈగ్రామమునకు సెల ౧౭ ౧౨ గ్యాసునూనెడబ్బాలు వచ్చుచున్నా వెలుతురుమాత్రము సరిగా వెలిగించడములేదు అయితే యిన్నిడబ్బాలనూనె యెక్కడపోవుచున్నదోయేమో తెలియదు. తెల్లనూనెమాత్రము కోపరులకు కల్వు కోపరులకు వారికే గ్యాసునూనె యివ్వబడును. యితరులకు పచ్చనూనె- అదికూడ మనుష్యునికి పావుశేరు లేక అర్ధశేరు దొరుకును. అదికూడ యెంతయో ప్రయత్నముపై. ఇంతకుపూర్వము ప్లేగువచ్చినప్పుడు లోకల్‌ఫండువైపునుండి చాలమందికి డాంబర్లు మరియు బొంగులు యివ్వబడెను.కాని యిప్పుడుమాత్రము కొందరికే యివ్వబడెను. శ్రీమాన్ బాల్ప్రసాద్ అడ్వొకేటుగారుకూడ ౫౦ గుడిసెలకు సరిపోవునన్ని డాంబర్లు బీదలకు యిచ్చిరి.

౧౫-౧-౪౫ నాడు సాయంత్రం ౩ గంటలకు సంగారెడ్డినుంచి శ్రీసూబేదారుసాహెబుగారు సూబా మెదకు, శ్రీ నర్సింగరావుగారు (రయ్యతు పత్రికాసంపాదకులు) తాలూకుదారు జిల్లా మెదకుగారు వచ్చేసిరి. స్థానిక వ్యాపారులతో మరియు కృషికులతో విచారించిరి. [illegible] తమకు తప్పక సహాయము చేయగలరు. నేను దానికి తగిన వ్యవస్థ చేయగలను అనిరి. ఆయ్యా [illegible] జిల్లాలో యిచ్చునటువంటివిత్తనం బాగాలేవు. యింతేగాక మాజిల్లాలో పండునటువంటివడ్లను గిర్నీలోపోయించి బియ్యం చేసి పట్టణములకుపంపుటయు మరి మాకు యిచ్చుబియ్యము యిచ్చుట కలదు, లెవీకిష్టములో కొంత పొరపాటుకూడ యున్నదనియును యింతేగాక వ్యాపారులకు సరకులమునకు లైసెన్సులు దొరుకకపోవుచున్నవి ప్రభో అని మొరపెట్టుకొనిరి. వానికి తగిన వ్యవస్థ చేయగలనని చెప్పి కామారెడ్డికి వెళ్ళిపోయిరి- ప్లేగువ్యాధినుండి నిత్యము ఒకరిద్దరుచనిపోవుచునే యున్నారు. దొంగలబాధ యెక్కువగుచున్నది- కావున యింక కొందరుపోలీసులను ఎక్కువచేసిన బాగుండును.

ఇఫెటోశ్రీ

బాబోద్భవనంతటిని సంతోషకరమైనదిగను
ఆరోగ్యకరమైనదిగను తయారుచేయును!

శిశువులయొక్క సున్నితమైన జీర్ణకోశములను దృఢపరచును. మరియు వారికి అన్నివిధములైన శిశురోగములనుండి కాపాడును పండ్లు వచ్చునపుడు కలుగు జబ్బులకు చాలా ప్రయోజనకరమైనదని నిరూపించబడినది.

అన్ని చోట్లను దొరకును

తయారుచేయువారు:—

హైదారాబాదు కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్

Khan andsons) హైదారాబాదు - దక్కన్

గృహిణులందరికీ

మంచి వార్త

న్యాఫో	వివిధరీతులగా భోజనాలయమునకు సమకూ
యింక విసరు	మీపిల్లలకు మంచి తినుబండారముల నొసంగునది
కస్కరలేదు	రుచివంతములగు వస్తువులను మీపిల్లలు కొసంగునది
——	యింటి యజమానునకును యతని స్నేహితుల
యింక దంప	కును కావలసిన తీపి పదార్థములను సమకూర్చును
నక్కరలేదు	మీయింటికి కావలసిన ప్రతివస్తువును సిద్ధపరచును

పూరగాయ మొదలు జామ్ వరకు

న్యాఫో! మీకు కావలసిన వస్తువులపొందుటకు మోజంజాహిమార్కెటు గుల్‌జార్‌హౌజ్, నాంపల్లి వద్దనున్న మా ప్రదర్శనాలయములకు రావీలులేకున్నచో యీయోజనసే ఒక ఉత్తరము

దినేషనల్ ఫుడ్‌ప్రాడక్టు లిమిటెడు

హైదరాబాదు దక్కన్

సరస్వతీ పాకెట్ డిక్షనరి

[illegible] 17.000 [illegible] రు. 2-0-0

పేజీలు [illegible] వెల
840 6-0-0

[illegible]

పేజీలు [illegible] వెల
1168 [illegible]

[illegible] రు. 6-0-0 [illegible]

నవలలు-నాటకములు-కథలు

[illegible] 4 [illegible] 11 [illegible] 25 [illegible] పబ్లిషరు సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

SHARLA SNUFF
శర్‌ల-నస్య
SHARLA SNUFF Co
HYDERABAD-DN

సర్‌ల నస్యము

నిర్మలమైన పొగాకుచే తయారుచేయుబడినది. ఒక సారి ఉపయోగించి చూచిన దానిగుణము మీకు తెలియును.

ప్రతి దుకాణములో దొరకును

హబ్బె డబ్బా

రిజిష్టరు సర్కార్ ఆలీ నెం ౪౫

పిల్లల మొగుళ్ళరోగము లేక దగ్గు జ్వరము కడుపునొప్పి మలబద్ధకము ఉబ్బసము నిమోనియా మరియు పిల్లల అన్నివిధములైన వ్యాధులకు రామబాణము వంటిది.

౬౪ మాత్రల వెల ౧ రూపాయి
౧౨ మాత్రల వెల ౪ అణాలు
వాడే రీతితో దొరకును

ప్రతి గ్రామములో

ఏజంట్లు అవసరము

మీరు తొందరగా దరఖాస్తు ఇచ్చిన యెడల చాలాకమీషను ఇవ్వబడును

దేశీ దవాఖానా

ఫోన్ నెం ౨౯౭౪
జంజాహీ మార్కెటు వద్ద
[illegible]బాదు - దక్కన్

క్షయవ్యాధి

వెంటనే నిరోధించును

హెమక్ క్షయ వ్యాధికి అద్భుతమైన మందు. ఇతర విధానములవలన గుణము కలగని అనేకమంది వ్యాధి గ్రస్తులకు శ్రమనివారణ చేసిన అద్వితీయమైన సూత్రముగల దీనియందు ఘటికము, ఇనుము బంగారము, అభ్రకము, రాగి, మొదలగు విలువగల వస్తువులు చేర్చ బడినవి. వైద్యులచేత విరివిగా శిఫారసు చేయబడుచున్నది. వ్యాధి నివారణ శక్తికి హెమక్ అద్భుతంగా పేరుపడ్డది.

హెమక్

క్షయవ్యాధికి దివ్యఔషధము

ది దక్కన్ ఆయుర్వేదాశ్రమము
ఫార్మసీ లిమిటెడు
[illegible] హైదరాబాదు. దక్కన్

జి. పి. సోమనాథ్ పాల్

బ్యాంకర్
[illegible] హైదరాబాదు దక్కన్.
[illegible]
[illegible]
హైదరాబాదు దక్కన్

ది హైదరాబాదు కో ఆపరేటివ్ డొమినియన్ బ్యాంక్ లిమిటెడు

(స్థాపితము [illegible])

కార్యాలయము: షాహారాడిస్కాని హైద్రాబాదుదక్కన్
టెలిఫోన్ ౨౪౧౦

అధునాతనమైన బ్యాంకు వ్యాపారములన్ని ఎక్స్చేంజి అగ్ని, చోరభయములేని అరలయందు వస్తువులను భద్రపరచుట మొదలైన పనులు చేయబడును.

ఈ క్రింది స్థలములకు డ్రాఫ్టులు యివ్వబడి అక్కడినుండి హుండీలు వసూలు చేయబడును

బ్రిటీషు ఇండియా—

బెంగుళూరు	బెల్లారి	హైదరాబాదురాష్ట్రము—
బొంబాయి	మండలేశ్వర	భోనగిరి
కలకత్తా	సేలం	గుల్బర్గా
కరాచి	తంజావూర్	జాల్నా
లాహోర్	తిరుచనాపల్లి	కొప్పల్
మదరాసు	తిరుపతి	నాందేడ్
నాగపూర్	వేలూరు	నిజామాబాదు
పాట్నా	విశాఖపట్టణం	పర్భని
త్రివేండ్రం	ధార్వాడ్	రాయచూర్
అనంతపూర్	గడగ్	ఔరంగాబాదు
బరంపురం	నాగపట్నము	
బెజవాడ	కుంభకోణం	హైదరాబాదు (సిటీ)
కాలికట్	హుబ్లీస్టేట్	నవాబ్‌షా (,,)
చిత్తూర్	హుబ్లీ	మీర్‌పూర్‌ఖాన్ (,,)
కోయంబత్తూర్	సూరత్	అరాచ్చా (,,)
కంజీవరం	బాలాఘాట్ (సి-పి)	సక్కర్ (,,)
వార్ధా	చింద్వారా (సి. పి)	దాదూ (,,)
రాజమండ్రి	మాండ్లా (సి-పి)	టట్టా (,,)
కడలూర్ యన్., టి.	ఖాండ్వా (సి. పి)	
డిండిగల్	దర్యాపూర్ (సి)పి.	

యింకఇతరవివరములుకొరకు మీరు ఈక్రింది వారికి వ్రాసి కనుగొనవచ్చును

కె.యల్.వి.అయ్యర్
మేనేజరు

పూర్తిగా నయముచేసి కొనుటకు

ట్రేడ్ మార్కు

జాండువారి

కాంఫో-కోడి-వానక

1 [illegible] కలుగజేయు మందులు గలవు శ్వాసలో దగ్గును నివారించును.
2 అప్పుడైనను, మరియు దీర్ఘకాలమునుండి [illegible] పూర్తిగా నయముచేయును.
3. మరియు ఇతర [illegible] జబ్బులకును [illegible] పనిచేయును. [illegible]

జాండుఫార్మావర్క్సు, లిమిటెడ్ బొంబాయి.
నైజాంరాష్ట్రపు ఏజంట్లు
డి. జె, పారిఖ్ అండుకో, సికింద్రాబాదు

ప్రాణనాథ ఫార్మసీ

ప్రదర-సుధారిణి (స్త్రీలకు వరప్రసాదిని) ఈమందు యెటువంటి తెలుపు, ఎరుపు, పచ్చని ప్రదర సంబంధములకును రామబాణము. నూతనమే కాక పురాతనవ్యాధినికూడ గ్యారంటీగ కుదుర్చును- పైమందును ఒకసారివాడిన మీకే గుణము తెలియగలదు. వెల రూ. 2-8-0

పుష్టి సుధా చూర్ణము మూత్రములో లేక స్వప్నములో వీర్యము పోవుచున్నచో నీచూర్ణము దానిని గట్టిపరచి బలము కలుగజేయును. ఎటువంటి పలచని ధాతువునుకూడ కుదిర్చి గట్టిగాచేయును సంభోగ సామర్థ్యము లేనివారికి యిది అమృతమువంటిది. వెల రూ. 2-8-0

సోజాక్ శత్రు శగరోగమను భయంకరవ్యాధి దేహమును చెరిపి మూత్రములో మంట ఎరుపు తెలుపుశగలను గ్యారంటీగా బాగుచేయబడును. వెల రూ 2-8-0

ఏజంట్లకు మందులకు యీ క్రింది అడ్రసుకు వ్రాయండి వీరిమందులు అన్నిచోట్ల దొరుకును
సోల్ ఏజంట్లు—

నలినీకాంత్ అండ్ బ్రదర్సు

3199 పాతజెయిలురోడ్డు, సికిందరాబాదు - దక్కన్.
ఏజంట్లు—కె. పుల్లయ్య, యం. రాములు, మహబూబునగరము

బస చేయుటకు

దిరాయల్ హోటల్

ఫోన్‌నెం. 3462
Khanand Sons
హైదరాబాదు దక్కన్

చందా వివరాలు
సంవత్సరము చందా ... పాతికరూపాయలు
ఆరు నెలలకు ...
విదేశీయులకు చందా ... రూ.
విడి ప్రతి, ౧-౪-౦
[పాత ప్రతిక వెల ప్రత్యేకము

Vol 19 — No 71

గోలకొండపత్రిక
Golkonda Patrika

Published on every Monday and Thursday. Hyderabad Dn.

The only Popular Paper that reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISEMENT

22—1—1946

దివ్యవాణి వెక్కిరించ బోయి వెక్కిలపడినది

యస్. చంద్రగిరి

[illegible]

గజ్జి మందులు

(౧) [illegible] ... 3 దినాలు ... [illegible]

(౨) [illegible] ... 3 దినాలు ... [illegible]

పైన తాటించేయోగాలు

(౩) [illegible]

గజ్జిమందుగోరువారు [illegible]

ఇట్లు
ఆయుర్వేద వైద్య
... కొండంగల్ పాలీ
... ఆంగడీరాయచూరు.

త్వరలో రానున్నది!
అత్యద్భుత తెలుగు చిత్రము
శ్రీ రామ జననం
చిత్రా టాకీస్
సికింద్రాబాదు

కీ. శే. జి. నరసయ్యగారు

హైదరాబాదులోని సుల్తాను బజారులో ప్రేమసాగర ప్రెస్సుయజమానులగు ఘనపురం నరసయ్యగారు కొన్ని దినములనుండి జబ్బుపడియుండిరి వారు నిన్న చనిపోయిరి వారి గౌరవార్థము నగరములోని తెనుగువారి ప్రెస్సులుమరి కొన్నియితర ప్రెస్సులు మూసివేయబడెను.

పిల్లలు ఉచితంగా ఇస్తాము

[illegible]

Printed & Published ...